

శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 08

సంచిక : 10

**నేపథ్యం:**

**సమ్మేళనము - శరణాగతి**

చైత్ర పౌర్ణమి

ఏప్రియల్ 12, 2025

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | 2007 లో జరిగిన శ్రీ భరద్వాజ మాస్టర్ భక్త సమ్మేళనం సందర్భంగా శ్రీ సార్ మరియు అనంత కృష్ణ గారు, సాయి శివ చెప్పిన సత్సంగం |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దగ్గాస్వామి

సత్సంగత్వే నిస్సంగత్వం నిస్సంగత్వే నిర్మోహత్వం
నిర్మోహత్వే నిశ్చల భక్తి: నిశ్చల భక్తే జీవన్ ముక్తి:

## విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 10 |
| 3 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 17 |
| 4 | మహాత్ముల వాక్యాలు | 29 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి






సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# సంపాదకీయం

ఓం సాయిరాం

ప్రియమైన మిత్రులందరికీ, నమస్కారములు.

మనందరినీ ఈ సమ్మేళనము అనే కార్యక్రమము ద్వారా ఒక చోట చేర్చి మనందరి ప్రవర్తనలు వేయి కళ్ళతో గమనిస్తూ మనలను ప్రతి ఒక్కరినీ మనము ఉన్న స్థాయి నుండి పైకి లాక్కోవాలనేదే శ్రీమాష్టరుగారి ఆశయము. అదెలాగు అంటారేమో?

సమ్మేళనము జరపడం ద్వారా ఒక నిష్కామకర్మ మన చేత చేయిస్తున్నారన్నమాట. నిష్కామకర్మ యొక్క ఆశయం ఏమిటి? మనలోని మలదోషాన్ని నిర్మూలించుకొనుట మాత్రమే. అంతేగానీ ఇంకొంచెము మలదోషం పెంచుకోమని కాదు. ( రాగ, ద్వేష, అసూయ భావముల చేరికే మలదోషం). రాగద్వేషాలంటే ఇష్టము, అయిష్టములని అర్థం. భగవాన్ నియతి ననుసరించి ఎలా జరగాలో అలాగే జరుగుతుంది. రాగద్వేషాల స్పర్శలేకుండా చూస్తూ, మనలోపల జరిగే బొమ్మలాట అంటే వచ్చే భావ పరంపరలు గుర్తిస్తూ, వివేక విచారాలతో నిర్మూలించుకుంటూ, క్రొత్తవి చేరకుండా, పాత వాటిని నిర్మూలించుకునే పని చేయాలి. మనందరము శ్రీమాష్టరుగారి చేతిలోని కీలుబొమ్మలమని, విశ్వ కళ్యాణము అనే పాయసం


కాచెందుకు వాడే తెడ్డు లాంటి వారిమని, పాయసం చేసే నాథుడు శ్రీమాష్టరుగారని ఒక్క క్షణం ఏమారకుండా గుర్తు పెట్టుకొని నడుచు కోవాలి.

మన ఉపన్యాసాల వల్లనే ఇతరులు బాగుపడుతారా? మనం ఈ విశ్వంలో 1% జనానికి మన ఉపన్యాసం వినిపించ గలుగుతున్నామా? లేనే లేదు. అడిగిన వారికి అడిగిన చోట సమాధానమిస్తున్న శ్రీమాష్టరుగారిని మరచి పోకూడదు. మనబోధ లెంత? మన కరపత్రాలెంతవరకు వారి పవిత్ర ఆశయాన్ని నెరవేరుస్తున్నాయి? వారి ఆశయమేమిటి?

ఈ సమ్మేళనం అనే వంట ద్వారా (మందు ద్వారా) మన మలదోషం సాధ్యమైనంత తొలగించడం కోసమే ఈ సమ్మేళనం విశ్వవిభుడు అనుగ్రహించారు అని అనుక్షణం ఎరుక కలిగి అభ్యసించటం నేర్చుకొంటూ మన గురువును సంతోష పెట్టకుంటే ఈ సమ్మేళనాల అర్ధము - ప్రయోజనము మనము ఏమి గ్రహించినట్లు ? ప్రతి చిన్న విషయము - సందర్భము లో మన ఇష్టా - ఇష్టాలు ప్రక్కన పెట్టి, శ్రీమాష్టరు - సార్ ఆ సందర్భము లో వ్యవహరించుటకు ఇచ్చిన సూచన ఏమిటి ? ఎలా









వ్యవహరిస్తే వారు ప్రీతి చెందుతారు ? అన్న గుర్తుతో వారి ఆచరణ - సన్నిధి ఏమరుపాటు లేకుండా గుర్తిస్తూ క్రొత్త మలదోషాలు చేరకుండా, పాతవాటిని సాధ్యమైనంత వరకు కడిగేసుకోవడానికి ప్రయత్నంతో సాగితే ఈ సమ్మేళనాల మధురమైన ఔషధం (మందు) అనే పాయస పానం చేసి వారి విందు పనిలో భాగం (ఆనంద భాగ్యము) పంచుకోగలము.


శ్రీ సార్ మాష్టారిభోదామృతం లో హెచ్చరించినట్లు “సమ్మేళనములో turn out చేసిన పని కాదు ముఖ్యం. 'మనం ఎంత వరకు మలదోషం నిర్మూలించుకున్నాము, క్రొత్త మలాలు ఎంత వరకు చేరకుండా బయట పడ్డాము" అనేదే లెక్క. సమ్మేళన నిర్వహణలో హృదయ పూర్వకంగా పాలుపంచుకోకుండా, మన ఇష్టా ఇష్టముల ప్రాధాన్యత - మన అభిప్రాయముల ప్రకారమే జరగాలి అనే ప్రాధాన్యతతో సద్గురు స్మరణ కోసమే ఈ సమ్మేళనము అనేది మారిస్తే శ్రీమాష్టరుగారికి శ్రమ కలిగించిన వారమౌతాము. ఎంత గొప్పగా పని turn out అయ్యి ఎందరు పొగిడినా సరే, సరిగా తీసుకోని ఈ సమ్మేళనాల ఔషధం వికటించి - విషంగా పరిణమించి వారి సన్నిధి సౌఖ్యాన్ని - కృప ను అనుభవించలేము.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

శ్రోతలు కూడా చాలా జాగ్రత్తగా పాలుపంచుకొని భాగస్వాములు అయితేనే నిష్కామ కర్మ చేసినవారు అవుతారు. లేకుంటే చివటం అమ్మగారు చెప్పినట్లు "నీకు రావడమైనా వచ్చిందంటే?" అన్నట్లు అవకూడదు. సమ్మేళనానికి ఎలా రావాలి? ఎలా ఉండాలి? ఎలా వెళ్ళాలి? అనేది ఎవరికి వారే తెలుసుకోవాలి, సరిచూసుకుంటూ ఉండాలి. అలా కాకుంటే చివటం అమ్మ చెప్పింది అక్షర సత్యం అవుతుంది.

సమ్మేళనమంటే రెండు రోజులపాటు సహజీవనం చేయడం నేర్చుకోవడం అన్నమాట. ఈ కొద్ది మంది like minded people తో కొద్ది గంటలు సహజీవనం చేయలేని వాళ్ళము, బ్రతికినంత కాలం ఇంత పెద్ద విశ్వంలో సంతోషముగా సహజీవనం ఎలా చేయగలమో యోచించండి? ఆ అభ్యాసము నేర్చుకొని సాధించేందుకు సద్గురువు సమకూర్చిన బరియే సమ్మేళనం సమయము - ప్రదేశము.

**శ్రీ మాష్టారి బోధామృతం నుండి శ్రీ సుబ్బరామయ్య సార్ మాటలు:**

*“శ్రీమాష్టరుగారు నేడు మన చర్మ చక్షువులకు కనిపించకున్నా అంతటా నిండిన చైతన్య రూపులై మనలను అనుక్షణము కనిపెడుతూనే ఉన్నారు. తగిన విధంగా అనుభవములిస్తున్నారు. కానీ మనం మాత్రం వారు*

*బోధించిన దానిలో నూటికొక్కటి ఆచరించినా వారికి ఆనందం కల్గిస్తాము. భగవంతుడు మన దగ్గరకు పంపిన ప్రతి పైసా గానీ, వస్తువుగానీ జాగ్రత్తగా ఆయన సేవకు మాత్రమే వినియోగించండి. మన సుఖాలకు, భోగాలకు వాడరాదని బోధించారు. ఉదాహరణలు ఎన్నైనా ఇవ్వవచ్చు. ఒక గ్రంథం అవుతుంది. నెల్లూరులో ఏవో పనులుండీ చాలా చోట్ల తిరగ వలసి వస్తుందని శ్రీ D. జయచంద్రారెడ్డి గారిని సెలవు పెట్టి రైల్వే స్టేషనుకు రమ్మన్నారు. జయచంద్రారెడ్డి రోజంతా తమతో ఉండేటట్లు ఒక ఆటో మాట్లాడి కాంట్రాక్టుకు కుదుర్చుకొని రైలు స్టేషనుకు తీసుకొచ్చారు. రైలు దిగిన శ్రీమాష్టరుగారిని ఆటో ఎక్కమంటే ఎక్కకుండా ఆటోవానికి పది రూపాయలిచ్చి పంపేసి రెడ్డిగారి లూనా మీద రోజంతా తిరిగారు. ఎందుకు ఆటోకు డబ్బు వృధా అవుతుంది. ఆ డబ్బు మరొక మంచి పనికి పనికొస్తుందని వారి భావన.*

*ఎన్నోమార్లు ఎక్స్ ప్రెస్ రైల్లో పోదామంటే వద్దు పాసింజర్ టిక్కట్లే తెమ్మనేవారు. ఎక్స్ ప్రెస్ కు ఒక చార్జీ డబ్బు పాసింజరుకు రెండు చార్జీలకు వస్తుంది. ఈ విషయం ప్రతి విషయంలోను వర్తిస్తుంది.*

*నన్నొకసారి పది కిలోలు నక్క దోసకాయలని (సన్న దోసకాయలు) తెమ్మన్నారు. అది అమ్మగారు విని అవి ఎందుకని అడిగారు. తరిగి వరుగు పోసుకుంటే పులుసులో వేసుకోవచ్చు. అర్థరూపాయ ఖర్చుతో ఐదు రూపాయల ఖర్చు తప్పుతుందన్నారు. ఇదంతా మనము నేర్చుకుంటే ఆర్థిక ఇబ్బందులే దరిచేరని జీవిత విధానమవుతుంది.*

*అయితే నేడు ప్రతివారమూ మన ప్రవర్తనను మనమే విమర్శించు కోవాలి. "నా దగ్గర డబ్బు ఉంది నేను ఖర్చు పెట్టుకుంటాను?" అనేది సరైన పద్ధతేనా? మన ఖర్చులు ఆదాచేసి సాయి రూపాలైన నిరు పేదలకేమి చేస్తున్నామో యోచించాలి. ఏదో డబ్బు దానం చేయడం కాదు.*

1. *శ్రీమాష్టరు గారు చద్దన్నం తిని డాక్టరును పోషించారు.*
2. *రైలు చార్జీలు ఆదా చేసేందుకు పాసింజర్లో లో ప్రయాణం చేశారు.*

*3. ఇస్త్రీ లేని బట్టలు ధరించారు.*

*4. తానుగా లాడ్జీలలో విశ్రమించలేదు.*

*నేడు మనం పుణ్య క్షేత్రాలకెళ్ళినప్పుడు ఎంత ఖర్చయినా లాడ్జిలే కోరుతాము. చౌల్ట్రీ, ఉచిత లాడ్జీలకు అడుగు పెట్టము.*

*సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ మరచి పోతున్నాము.*

*ఈ సమ్మేళనాలలో ఏమి నేర్చుకున్నాము అనేది వదలి ఎంత గొప్పగా విమర్శించామని ఆనంద పడుతున్నాము. శ్రీమాష్టరుగారు మన ప్రవర్తనకు ఏవిధంగా సంబర పడుతారో తెలియదు."*

వాళ్ళకంటే మనం సమ్మేళనం బాగా చేశామని అనుకోవాలి అనేది ధ్యేయం కాదు - సద్గురుని మెప్పించేది. మనం మన మలదోషం పోగొట్టుకొనే ప్రయత్నం ఎంత చేశాము? ఇష్టా ఇష్టాలను ఎంత కడిగేసు కొన్నాము. సద్గురు ఇష్టంతో సమ్మేళన కార్యక్రమము ద్వారా మలదోషం పోగొట్టుకునే అవకాశం ఎందరికి ఎంత వరకు ఇచ్చాము? అనేదే మన ధ్యేయం కావాలి. వచ్చిన వారికి, శ్రీమాష్టరుగారి సమ్మేళనాలు జరిపే వారికి, శ్రీమాష్టరుగారి ఆశయం ఎంత నెరవేర్చాము అనేది లెక్క. ఎంత ఖర్చు పెట్టుకున్నాము, లేదా లాభ సాటిగా చేసాము? ఎందరికి వాడి వార్చుము ? ఎన్ని వంటకాలు పెట్టాము ? అవి ఎంత అద్భుతం గా వండాము? ఎందరు మెచ్చుకొన్నారు ? లేదా సణుగుకున్నారు ? ఎంత మంది పాల్గొన్నారు ? అనుకున్న

కార్యక్రమాలు అన్ని చేసేసామా ? అనేది లెక్క కాదు. కేవలము అన్ని రూపాలలో ఉన్న మన గురువును ఈ అన్ని పనులలో - కార్యక్రమాలలో గుర్తిస్తూ ఉన్నామా ? ఆ గుర్తుతో నడచుకుంటున్నామా? ఆ గుర్తు ను అభాసాన్ని దృడం చేసుకోమ్తున్నమ - సమ్మేళనము అనే బాహ్య క్రియము మరచి సద్గురువు అనే విశ్వ చైతన్నాన్ని అనుభవిస్తున్నామా ? ఆ చైతన్యము తో మమేకమై నేను, మనం గా లేక నడపబడుతున్నామా? ఏక ఏవ పరోభంధువు అయిన సద్గురుని శరణాగతి ఎంత అనుభవిస్తున్నాము అనేదే లెక్కగా సమ్మేళనాలు నిర్వహించుకొంటూ వారి ప్రీతికి పాత్రులము అవుదాము.

## భక్తుల అనుభవాలు

శ్రీ సార్ శ్రీ సాయిమాష్టర్ నిలయం లో నిర్వహించే సమ్మేళనాల గూర్చి సాయి ఇలా పంచుకొంటున్నాడు :

శ్రీ సార్ గొలగమూడిలో (సాయిమాష్టర్ నిలయం లో) గురుపూర్ణిమ, విజయదశమి, మాష్టారి ఆరాధన, స్వామి ఆరాధన, బ్రహ్మంగారి ఆరాధన జరిపించేవారు.

ఈ సమ్మేళనాలు రెండు విధాలుగా ఉండేవి. మొదటి కోవలో కొద్దిమందితో జరిగే సత్సంగమే ప్రధానం గా ఉండే సమ్మేళనము, రెండవ కోవలో ఎందరో బయటనుండి హాజరు అయ్యే సేవ ప్రధానంగా ఉండే సమ్మేళనాలు ఉండేవి. శ్రీ వెంకయ్య స్వామి ఆరాధన, 2007 లో జరిగిన శ్రీ మాష్టారి భక్త సమ్మేళనము రెండవ కోవకు చెందిన సమ్మేళనాలు కాగా మిగిలిన అన్ని మొదటి కోవకు చెందిన సమ్మేళనాలుగా పేర్కొనవచ్చు.

సత్సంగ ప్రధాన సమ్మేళనాల లో ఎక్కువ సమయం సత్సంగలో అందరమూ కలసి పలు పంచుకొనే విధంగా ఉండేవి. ఉదయ ఆరతి మొదలుకొని టిఫిన్, భోజనం, వానిని త్వరగా తయారుచేసుకొనే సమయము తప్ప మిగిలిన సమయము అంతా సత్సంగము, ఆరతి లతో గడిపిమ్చే వారు. స్వామి, సాయి మాష్టార్ల ఫోటోలకు పూలహారాలు సమర్పించి కొబ్బరికాయ కొట్టే వారు. వారి సన్నిధి - భోధల మననంలో గడపటమే సమ్మేళన ధ్యేయంగా ఉండేది.

ఎక్కువ మంది పాల్గొనే సేవ ప్రధాన సమ్మేళనములలో మనకు ఇచ్చిన పని స్వామి సేవ గా  చేయటం మాత్రమే ముఖ్య ధ్యేయంగా ఉండేవి. ఆహార సేవనానికి తప్ప సత్సంగం కై కాని, మరే విషయమైన  మన పని నుండి మరల శ్రద్దతో చేయటమే శ్రీ సార్ ను మెప్పించేది గా ఉండేది.

అవసరమైనప్పుడు శ్రీ సార వచ్చి రెలివ్  చేసి మరి పంపేవారు. స్వామి సేవగా పనిచేయుటకు శ్రీ సార్ అంత ప్రాముఖ్యత ఇచ్చేవారు.

**సద్గురు శ్రీ పెసల సుబ్బరామయ్య మహారాజ్ గురించి ఉమామహేశ్వర రావు గారు  పంచుకొన్న విషయాలు:**

శ్రీమతి గంట సుగుణమ్మ గారు వీరి స్వగ్రామం తలుపులు దగ్గర దొరుకుపాడు పుట్టినిల్లు తలుపురు చెర్లోపల్లి గ్రామం ప్రస్తుతం వీరు బెంగుళూరులో ఉంటున్నారు. వయస్సు సుమారు 70 సంవత్సరాలు.

శ్రీ సుబ్బరామయ్య సార్ గారు తలుపూరులో పని చేసేటప్పుడు ఈమె గారు విద్యార్థినిగా ఆ స్కూల్లో చదువుతూ ఉండేది. ఈమె సెవెంత్ క్లాస్ దాకా చదివింది. కానీ సార్ గారు 8, 9, 10th వారికి సైన్స్ టీచర్ గా పని చేసేవారు. కానీ సుబ్బరామయ్య సార్ గారు అంటే ఎలిమెంటరీ స్కూల్ నుండి హై స్కూల్ దాకా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ భయపడేవారు. ఎందుకంటే ఎప్పుడు క్రమశిక్షణగా ఉండేవారు. సార్ విషయంలో ఎవరే గాని ఎదురు ప్రశ్నలు వేయరు "కానీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ ఆయనను వదిలి ఉండేవారు కాదు. అందరితో సంతోషంగా మాట్లాడుతూ ఎప్పుడూ నవ్వుతూ ఉండేవారు. నా చదువు అయిపోయింది. ఆడపిల్లలను ఎక్కువ చదివించలేక ఇంట్లోనే

ఉన్నాను. మా నాన్నకు మేము ఐదు మంది కూతుర్లు అందులో నేను పెద్దదాన్ని నేను తలుపూరు చెర్లోపల్లి గ్రామంలో ఉన్నప్పుడు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారితో పాటు సుబ్బరామయ్య సార్ గారు కూడా మా గ్రామం వచ్చారు. అప్పుడు నేను మా ఇంటి కాంపౌండ్ లో ఉన్నాం. మేము బయటకు రాము, కాబట్టి సార్ ని మా కాంపౌండ్ లో నుండి పిలిచాను. అప్పుడు సార్ వచ్చి  పలకరించారు. నేను కాఫీ తాగమని అడిగాను. "అమ్మాయి మేము స్వామి వెంబడి వచ్చాము. ఎవరి ఇళ్లకు వెళ్లకూడదు, స్వామిని వదిలి మేము ఏమి తీసుకోము” అని చెప్పి వెళ్లారు. తర్వాత సుబ్బరామయ్య సార్ గారు నాకు ఒక పుస్తకం ఇచ్చారు. అది ఇప్పటికీ నా దగ్గర ఉంది. దాన్ని గురుప్రసాదంగా భావించి పూజ గదిలో ఉంచుకున్నాను అని గంట సుగుణమ్మ గారు వివరించారు.

డేగ పూడి నివాసి కూచి మోహన్ గారు ఇలా చెప్పారు. నేను కలిచేడులో పదవ తరగతి వరకు చదువుకున్నాను. మాకు సుబ్బరామయ్య సార్ గారు అంటే చాలా ఇష్టం ఎందుకంటే క్లాసులోకి ఎంటర్ అయినప్పుడు ఆ పిరేడ్లో 10 నిమిషాలు షిరిడి సాయిబాబా గురించి చెప్పేవారు. ఆ తర్వాత పాఠాలు చెప్పేవారు. సాయంకాలం నాలుగు గంటలు కాగానే సుబ్బరామయ్య సార్ గారు హెడ్ మాస్టర్ గారి పర్మిషన్ తీసుకుని మమ్మల్ని అందరినీ తీసుకెళ్లి

వెంకయ్య స్వామి వారి దర్శనం చేయించి స్వామివారి ఆశీర్వాదాలు ఇప్పించేవారు. తర్వాత శ్రీ సార్ గారు తన సైకిల్ మీద ఎండు కట్టెలు మూసుకుని వచ్చి స్వామి ముందున్న అగ్నిగుండంలో వేసేవారు. ఇలా ప్రతిరోజు వెంకయ్య స్వామి వారి దర్శనం అలా చేయించేవారు.

సద్గురు కృప శేషు గారు ఇలా వివరించారు. శ్రీ సుబ్బరామయ్య సారు ముక్కోపి. నేను సద్గురు కృప మంత్లీ మ్యాగజన్లో శ్రీ పెసల సుబ్బరామయ్య సార్ గారి సేకరించిన లీలలు సద్గురు కృప మ్యాగ్జిన్లో వేసాను. నేను ఒకసారి గొలగముడికి వెళ్లి స్వామి దర్శనం చేసుకుంటున్నా వెంటనే సుబ్బరామయ్య సార్ సమాధి మందిరంలో నుండి బయటకు వచ్చి ముండా కొడకా నన్ను అడక్కుండా పుస్తకంలో నా పేరు ఎందుకేసావ్ అని అరిచాడు అప్పుడు నేను శాంతంగానే సార్ మీ పేరు వేస్తే పాఠకులందరూ బాగా చదవగలరు అందుకే మీ పేరు వేశాను సార్ అని సమాధానం ఇచ్చారు. వారం తర్వాత నాకు ఫోన్ చేసి అయ్యా శేషు ఒకసారి వచ్చి వెళ్ళన్నారూ అప్పుడు నేను సార్ ని కలిసాను నవ్వుతూ ప్రేమతో నన్ను దగ్గరికి తీసుకొని అయ్యా నేను సేకరించిన లీలలను మీ పుస్తకంలో వేసుకో. నీవు సేకరించిన లీలలు నా పుస్తకంలో వేసుకుంటాను అని చెప్పారు. నేను సంతోషించాను. గతంలో

జరిగిన విషయం తెలియదన్నట్లుగా ఉన్నారు. వారు గట్టిగా అరుస్తారే కానీ వారిది తల్లి లాంటి మనసు అని శేషు గారు చెప్పారు

కార్తీక్ ఇలా చెప్పారు ఒకరోజు సాయి మాస్టర్ నిలయంలో ఒక ఆయన్ను శ్రీ సార్ గారు గట్టిగా అరుస్తున్నారు. ఆయన పెద్ద తప్పు చేశాడు అందుకే వారిపై అరుస్తున్నారు. నేను వెంటనే వెళ్లి సార్ ఈ పుస్తకం మీద మీరు సంతకం పెట్టండి అని అడిగాను వెంటనే అరుపులన్నీ వదిలేసి ఏమి జరగలేదు అన్నట్టుగా నా వైపు చూసి నవ్వుతూ పుస్తకం తీసుకొని సంతకం చేసి నాకు ఇచ్చారు. వెంటనే ప్రశాంత వదనంతో అందరితో మాట్లాడుతూ ఉండిపోయారు.

శేషు గారి తమ్ముడు అయినా రామకృష్ణ హైదరాబాద్ వారిలా చెప్పారు నేను దాదాపుగా రెండు సంవత్సరాలు సాయి మాస్టర్ నిలయంలోనే ఉన్నాను. అప్పుడు నాకు సార్ గారు పుస్తకాల బాధ్యత అప్పజెప్పారు. సార్ ఎవరికైతే ఇవ్వాలనుకుంటారో వాళ్లకు ఫలానా పుస్తకాలు ఇన్ని ఇవ్వు అని చెప్పేవారు. నేను మాత్రం కేవలం కొన్ని పంపించేవాడిని. ఒకసారి ఒకరికి ఇన్ని పుస్తకాలు ఇవ్వని చేత్తో కొలత పెట్టి చూపించారు. నేను అతనికి కేవలం రెండు పుస్తకాలు మాత్రమే ఇచ్చాను. ఆ అబ్బాయి వెళ్లి సార్ కు చూపించారు. అప్పుడు వెంటనే సార్ గారు కొంచెం గట్టిగా రామకృష్ణ ఇన్ని

పుస్తకాలు, ఇన్ని పుస్తకాలు ఇవ్వండి అంటూ రెండు మూడు సార్లు చెప్పాడు. నేను వెంటనే సార్ చెప్పినట్టుగానే ఇచ్చాను. ఆ ముందు వారంలో నా చేత 70000 రూపాయలు పుస్తకాలకు డబ్బు కట్టమని ఇచ్చారు అప్పుడే వచ్చిన పుస్తకాలు అవి. ఆ పుస్తకాలు తీసుకున్న ఆయన ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులవి. ఆ చిన్న పుస్తకంలోని ఒక లీల శ్రద్ధగా చదివి దాన్ని అవగతం చేసుకున్నాడు. శ్రీ స్వామివారిని గట్టిగా ప్రార్థించాడు. అన్ని సమస్యలు ఆయనకు అతి త్వరలోనే తీరి ఉపశమనం కలిగింది. వెంటనే ఆయన సుబ్బరామయ్య సార్ దగ్గరికి వచ్చి సార్ మీరిచ్చిన పుస్తకం శ్రద్ధగా చదివి పారాయణం చేశాను, నా సమస్యలన్నీ తీరిపోయాయి అని చెప్పారు. అక్కడే ఉన్న నాకు ఆ వార్త వినగానే తల దిమ్మతిరిగిపోయింది. అప్పుడు వెంటనే సార్ గారు రామకృష్ణ మన 70000 మిగిలి పోయాయయ్యో అని అన్నాడు. అప్పుడు నాకు ఆ పుస్తకాల విలువ తెలిసింది.!!! అప్పటినుండి సార్ గారు ఎన్ని పుస్తకాలు చెప్తే అన్ని పుస్తకాలు తప్పకుండా ఇచ్చేవాడిని.

ఈ రామకృష్ణ గారే ఇంకో విషయం ఇలా చెప్పారు. ఒకరోజు సుబ్బరామయ్య సార్ గారు భోంచేస్తున్న సమయంలో నేను వెళ్లి సార్ ముందు కూర్చున్న. "సార్ నాకు ఒక ముద్దు పెట్టు అని అడిగాను. వారు

తినే అన్నంలో ఒక పెద్ద ముద్ద కలిపి నా చేతిలో పెట్టారు. నేను దాన్ని మహాప్రసాదంగా స్వీకరించి నోట్లో వేసుకున్నాను. అది రవ్వతో చేసిన వంట అందులో ఉప్పు లేదు, పులుపు లేదు, కారం లేదు, నూనె లేదు.. కేవలం ఆ పిడస పూర్తి మింగడ పడలేదు. ఆరుచి నేను అనుభవించలేకపోతున్నా ఎప్పుడెప్పుడు మింగడ పడుతుందా అని బలవంతంగా మింగాను. ఒక్క పూటకే, ఒక్క పిడచకే, నేను అంత ఇబ్బంది పాలయ్యాను. మరి ఎన్నో సంవత్సరాల నుండి వారు అలాంటి భోజనం తింటున్నారంటే వారి యొక్క నియమపాలన ఎంతటిదో నాకు అర్థమైంది అంటూ రామకృష్ణ గారు వివరించారు.

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

**26-04-2000 న శ్రీమతి K.భవానీ గారికి: ఆరాధన - సమ్మేళనాలు చేసుకొనే విధం, కష్టాలు - దు:ఖ రాహిత్యము**

గొలగమూడి, 26-04-2000

పూజ్య గురుబంధు శ్రీమతి K. భవానీ గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పెసల సుబ్బరామయ్య వ్రాయడం.

మీరు అడిగినట్లు అవధూతలీల, బోధామృతం, స్వామి సన్నిధి, పిలిచిన పలికే దైవం, స్వామి కృప మొ 1157 రు. ల పుస్తకాలు అశ్వారావుపేట క్రాంతి ట్రాన్స్ పోర్ట్ పై పంపుతున్నాను. లారీ రసీదు ఇందు వెంట పంపుతున్నాను. ఆ రసీదు వెనుక మీరు సంతకం చేసి ఎవరిద్వారా పంపినా పుస్తకాలు వస్తాయి. అక్కడనుండి మీరు తెప్పించుకోండి. డబ్బు మీరు వచ్చేటప్పుడు తెచ్చినా సరే లేక శ్రీ స్వామి వారి ఆరాధనకు మనవాళ్ళు వస్తుంటే పంపినా పరవాలేదు. లేక బ్యాంకు ద్వారా పంపాలంటే D.D. కి 30 రూపాయలు కమీషన్, రిజిష్టరు పోస్టు ఖర్చు 20 రూపాయలు = ఈ యాభై రూపాయలు మిగిలిపోతాయి. నెల్లూరులో ఏ బ్యాంకుకైనా పెసల సుబ్బరామయ్య అనే పేరుతో D.D. తీసి D.D. ని అకౌంట్ పేయీ ముద్ర వేయించి గానీ, క్రాస్ చేసి కాని పంపాలి. ఈ గొడవలు లేకుండా బోలెడుమంది వస్తుంటారు. నమ్మకస్తులైన మన వాళ్ళద్వారా పంపితే సరి.

1. శ్రీ మాష్టారి ఆరాధన చక్కగా జరిగినందుకు చాలా సంతోషము. నాకు వ్రాయకుంటే ఏమీ పరవాలేదు. ఈ అన్నదానాలలో ముఖ్యంగా అందరూ గమనించి ఆచరించవలసినదొక ముఖ్యమైన విషయమున్నది.

అందరూ కలసి మెలసి, స్నేహభావంతో, ప్రేమతో ఒకే కుటుంబంగా, ఐకమత్యముగా, సుహృద్భావంతో జీవించటం అనే అలవాటు నేర్పడమే సాయి సంకల్పము. అందుకే ఇలాంటి సామూహిక కార్యక్రమాలు, ఉత్సవాలు, తిరునాళ్ళ వంటివి ఏర్పాటు చేసేవారు. కానీ నేడు ఈ మహత్తరమైన సాయి భావాన్ని మరుగు పరచి అన్నదానం, తిరునాళ్ళు, ఊరేగింపు గొప్పగానే చేస్తారు... కానీ అంతఃకలహములు, పార్టీలు, ముఠాలు, బేధభావాలు ఎక్కువై పోతున్నాయి.

అన్నదానాలలో సాయి ఆశించిన ప్రేమభావం పూర్తిగా లోపించి బంధుప్రీతి, గొప్పవారు, బీదవారు అనే బేధభావము చోటు చేసుకుంటుంది. నాకు తెలిసిన కొన్ని చోట్ల సరైన గుడ్డలు లేక, తలకు సరైన సంస్కారము (చమురు దువ్వడం వగైరా) లేక ఉండే దీన జనులను separate గా ఒక పంక్తిలో కుర్చోపెట్టడం వారికి వడ్డించే పదార్ధములు సాంబారు అన్నము మాత్రమే - మిగిలిన నైవేద్యాలు, పాయసాలు, స్వీట్సు అన్నీ సరైన గుడ్డలు ధరించి వచ్చినవారికి, మన బంధువులకు, ఎక్కువ విరాళాలిచ్చిన వారికే వడ్డిస్తారు. వీళ్ళందరికీ ఇంటికి తీసుకుపొమ్మని పొట్లాలు కట్టిస్తారు. నిజంగా అన్నార్తులై తినాలని ఆపేక్ష గలిగి, తినగలిగిన, జీర్ణించుకోగలిగిన బీదలకు

చాలా స్వల్పంగా తీపి పదార్థాలు విస్తరకు రాస్తారు. ఇలాంటి చర్యలు చేసి బాబాగారికి మనస్తాపము కలిగించే కంటే అలాంటి పనులు చేయకుండా ఉండడం మంచిది కదా.

ఇండ్లకు గౌరవానికి పంపే పొట్లాలు వాళ్ళు తినలేరు. వాళ్లకి షుగర్, B.P. (బి.పి.) లు ఉంటాయి. ఆ పొట్లాలన్నీ శునకాల రూపాలలో ఉన్న సాయి ఆరగిస్తారు. ఇక్కడ అన్న సంతర్పణకు మానవ రూపంలో ఉన్న సాయిని తిరస్కరించి ఇండ్లలోని శునక రూపాలలోని సాయికి పెడితే సాయి సంతోషిస్తారా? ఇవే గాక, ఇలా జరగాలంటే ఎట్లా, ఇలాగే జరగాలని వాదులు, పోటీలు, కీచులాటలు. ఇలాంటి వాటికి నిలయాలయ్యే ఈ అన్నదానాల కంటే, చేయకుండా ఉన్నా ఉత్తమ మనిపిస్తుంది.

ఇవి తలెత్తకుండా, ఐక్యత, ప్రేమ, సుహృద్భావము పెంపొందేటట్లు ప్రతివారూ చేసుకోవాలి. అది పెంపొందించుకునేందుకే ఈ కార్యక్రమాలు. అంతేగానీ ఇంత పెద్ద విశ్వాన్ని సృష్టించి ఎన్నో అనంత కోట్ల జీవులను పోషించే పరమాత్మ ఉండగా మనమెంతటివారము ? అన్నదానాలు చేసి జీవుల ఆకలి తీర్చేందుకు.

2. మీరు ఎప్పుడూ కూడా పొరపాటున కూడా భావించరాని మాట "సర్వజ్ఞులు" అని వాడారు. ఇది చాలా తప్పు. భవిష్యత్తులో అలా ఎప్పుడూ భావించవద్దు. నేను మీలాంటి వాడినే. కాకుంటే కాస్త ఎక్కువగా చదువు తుంటాను, పని ఏమీ లేదు గనుక. అంతకు తప్ప ఏమీ లేదు.

3. మీ పాప ఫంక్షన్ చేయాలనే మీ కోరిక బాబా తీర్చినందుకు సంతోషము.

అమ్మా! మానవుని దు:ఖమునకు కారణమేమి. అన్ని మతాలు, బౌద్ధ, జైన, ముస్లిం, క్రీస్తు, హిందూ మతాలు ఏమి చెపుతున్నాయి. సాయి ఏమి చెప్పారు.

సర్వదు:ఖాలకూ మూలం కోరికే. దానిని మీరు ఎంత చంపితే అంత శాంతి, సుఖము అనుభవిస్తారు. అయ్యో కోరికే లేకుంటే ఇక బతకడం దండగ అనుకోకండి. సాయిచరిత్ర, గురుచరిత్ర చదివాక గంటల తరబడి యోచించండి. అలాంటి తీవ్రమైన యోచన కూడా పారాయణకంటే గొప్పదే.

గురువును తెలుసుకోవాలి, ఎందుకొచ్చినట్లు, పిడకలేరు కోడానికా ?

**శ్వాస వాయువులో, మట్టి మట్టిలో కలిసాక నీవు చేయగల్గిందేముంది, అన్నారు సాయి. గనుక మనం బ్రతికి ఉండగానే ఏమి చేయాలి? కోరికల నుండి బయట పడడమే మనం చేయదగ్గ, చేయవలసిన పని. అది**

**సాగనప్పుడు ఎన్ని పనులు చేసినా దు:ఖం వెంటాడుతూనే ఉంటుంది. పనులు అంటే సాధనలు అని భావం.**

భయము ఆందోళన మనలో ఉన్నాయంటే దానికి కారణం మనలో సాయి పై గల అవిశ్వాసమే కారణమంటారు మాష్టారు. ఆయన మనలను కనిపెట్టి చూస్తున్నాడు. మన కష్టాలన్నీ మన ఉజ్వల భవిష్యత్తుకే అనే గుర్తుంటే, ఇక భయం ఆందోళన రావు. అలాంటి ఎరుకతో, గుర్తుతో సాయిని గట్టిగా ఒక్క క్షణం వదలకుండా పట్టుకోవాలంటే మన పుణ్యం చాలా గొప్పదిగా ఉండాలి అంటారు గీతలో గాని, సాయిగాని. ఈ పుణ్యం పెంచుకోవాలంటే ఏ జీవికి ఉపకారం చేసినా పుణ్యమే. ఏ జీవికి అపకారం చేసినా పాపమే అంటారు వేమన గారు. ఏదో జీవులకు ఉపకారం చేసేది చేస్తూనే ఉన్నాము. ఆ జీవి రూపంలో సాయియే ఉన్నారన్న తీవ్ర ఎరుకతో చేస్తే అనంతమైన పుణ్యం వస్తుంది. అన్ని జీవులలో వెంకయ్య ఉన్నాడని వ్రాసుకోయ్యా అన్నారు శ్రీ స్వామి వారు. ఏ ప్రాణిని ఆదరించినా నన్నే ఆదరించినట్లన్నారు సాయి. అంతకంటే గూడా త్రికరణ శుద్ధి గల నామజపం గొప్ప పుణ్యకార్యం. మీ కష్టాలను తలుచుకొని బాధపడే దానికంటే వాటినే ఆధారంగా చేసుకొని బాబాను స్మరించి ఈ ఊబిలో నుండి బయట పడే తీవ్ర ప్రయత్నం చేయండి. మీరు మీ బిడ్డలకు చక్కని సంస్కారాలు, అలవాట్లు నేర్పించే

ప్రయత్నం చేయండి. ఆస్తిపాస్తులు ఇవ్వలేకపోతున్నామనే చింత పూర్తిగా వదలండి. మనం ఇచ్చినవి వారికి సంతృప్తినిస్తాయా? “మానవుడిచ్చింది నిలవదు, భగవంతుడిచ్చింది తరుగదు” అన్న సాయి మాట మరువకండి.

మానవుడు తరించాలంటే కష్టాలే గొప్ప వరాలంటారు మాష్టారు. కష్టాలు వచ్చినప్పుడు అందరూ ఏడుస్తూ కూర్చుంటారట. చక్కని గురుభక్తుడు ఆ కష్టాలనే తనకు సద్గురు అనుగ్రహించిన వరాలని తలచి వాటి వల్ల అనుక్షణం దైవస్మరణ మరువకుండా సాగించి ముక్తి నొందుతాడు అంటారు మాష్టారు. వారలా చేశారు. మనలనూ అలాగే చేయమంటారు.

4. శ్రీ స్వామి వారి దగ్గర ఉండాలంటే మీకు ఇబ్బంది లేదు. ఇప్పుడు శ్రీ సాయిమాస్టర్ నిలయంలో అలమరలు, తలుపులు పెట్టాము. మీరు రెండు లాకర్లు తీసుకొని వాటిలో మీ సామాను భద్రపరచుకోవచ్చు.

5. మీ మీద అపవాదులు వేశారన్నారు. అదంతా మీ మంచికే సాయి అలా చేయిస్తున్నారు. నిరపరాధులను దూషిస్తే దూషించిన వారి పుణ్యం, దూషణకు గురియైన వారికి వస్తుందట. దూషణ అనుభవించిన వారి పాపం దూషించిన వారు తీసుకుంటారట. ఇది నూటికి నూరు పాళ్ళు సత్యం (వార్తాలాపం).



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

6. మందిరంలో సేవచేసే ఆమెకు బాబా డబ్బు ఇచ్చేందుకు ఎవ్వరూ ఆక్షేపణ చెప్పకూడదు. బాబా డబ్బులేకుంటే మనమైనా కాస్త వేసుకొని ఇవ్వాలి. తప్పక ఆమెకు ఇవ్వండి, నా వాటాగా 50 రూపాయలు పుస్తకాల డబ్బులో తీసి ఇవ్వండి.

**మీరు త్వమేవమాతా పితాత్వమేవ అనే శ్లోకం మరచి పోవద్దు. నీవు చూచేదంతా కలసి నేనే అనే బాబా మాట ఆచరణలో పెట్టండి. మీకు కష్టాలు కలిగించేవారి ఎడల ఎలాంటి ద్వేషభావమూ రాకుండా చూచుకోండి. పైకి కాదు అంతరాత్మలో మీ మనసు మీకు సాక్షి. బాబా నా ప్రారబ్ధం పూర్తిగా ఖర్చు అయ్యేటట్లు త్వరగా చేయకూడదా? నాకు శాంతి, తృప్తి, ఆనందం ఈ జీవితంలో ఎప్పుడు చూపుతావు. అని మాత్రమే ప్రార్థించండి. ఇది చేయండి, అది చేయండి అని అడగటం దండగ. నాకేది మంచిదో అది నాకంటే మీకే బాగా తెలుసు. నా మంచిని కోరే ఓ దేవా! నిన్నే నేను శరణుపొంది నీ ఆజ్ఞలను పాటించేటట్లు చేయండి అని ప్రార్థన చేస్తూ... 108 ప్రదక్షిణలైనా మందిరంలో కుదరకుంటే ఇంట్లోనైనా చేస్తుండండి. కుర్చీలో పటం పెట్టి, ఇంట్లో అయితే ఒక నిత్యం అరగంట టైం పెట్టుకొని చేయండి.**

శ్రీ స్వామి వారి కృప సదా మీ కుండాలని ప్రార్థిస్తూ

పె. సుబ్బరామయ్య

**--------- సద్గురు దేవా శరణం శరణం ---------**

గొలగమూడి

తేది: 25-10-2000

**లక్ష్మక్కగారికి లేఖ**

పూజ్యగురు బంధువు లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు.

మీ లేఖ చేరినది. ధన్యవాదములు. మీ లేఖలో

1) పోటీలు, వంతులు, కీచులాటలు- వ్యక్తి ప్రాధాన్యత

2) రామదాసి సంఘటన

3) ఆలోచనలన్నీ అహంకారమే

అన్న విషయాలు తమరు ప్రస్తావించారని తలంచుచున్నాను.

**(1) పోటీలు, వంతులు, కీచులాటలు రావడానికి వ్యక్తి ప్రాధాన్యతలే కారణం. వ్యక్తి ప్రాధాన్యత ఎందుకు వస్తుంది? తాను మందిరానికి ఎందుకు వస్తున్నాడో తెలియకపోవడం వలన. ఏది చేసినా పరవాలేదు, చేయకపోయినా పరవాలేదు, ఎదుటి వ్యక్తి హృదయాన్ని గాయపరచరాదన్న ఎరుక ఏమారకుండా ఉంటే సున్నితమైన ప్రవర్తన వస్తుంది.** ఆ ప్రవర్తన ద్వారా మన సంస్కరణ వీలవుతుంది. అవతలి వ్యక్తి ప్రవర్తన పదిమందికి బాధ కలిగిస్తుంది కదా అనవచ్చు. కానీ సర్వానికీ యజమాని సద్గురువే. ఆయనకు చెప్పి మన బాధ్యత తీర్చుకుంటే సరి. ఈ ప్రయత్నంలో సబూరి మితిమీరి అవసరం. కానీ సద్గురువు మాత్రం శాశ్వత పరిష్కారం చేసి తీరుతారు. ఎవరైనా సరే గమ్యాన్ని గుర్తు చేసుకొని సాగుతుంటే పోటీలు,

వంతులు, కీచులాటలకు తావు ఉండదు. **అసలు గొడవంతా ఏదేదో సేవ అని భావించడంలోనే వస్తుంది. అసలు సేవ అంటే మనసును నిగ్రహించడమే అని ఎరుగకపోవడమే ఈ గొడవకు కారణం. ప్రతి వారిలోనూ వెలిగిపోతున్న సద్గురు జ్యోతికి ఆవరించియున్న మలినాన్ని తొలగించుకోవడమే అసలైన సేవ సాధన. మిగిలినదంతా వ్యక్తుల అజ్ఞానమే.**

పోటీలు వంతులు కీచులాటలద్వారా గురువుగారు మన ఎడల అసహ్యపడతారని ఎరుగకపోవడమే అలా ప్రవర్తింపజేస్తుంది.

(2) రామదాసి సంఘటన ఒక్కటే సాధనకంతా ముఖ్యమైన బోధ - నీకు పనికిరాని వస్తువు ఇతరులకు ప్రేమతో ఇవ్వమన్నారు. అట్లాకాదు. మనకు పనికివచ్చేదే అనుకుందాము. దానిని ఎదుటివాని అవసరాన్నిబట్టి మన అవసరాన్ని కాస్త ఆపుకొని ఇవ్వగలిగితే సాయి మనలను అలాచేసినందుకు ఎంత గొప్పగా అనుగ్రహిస్తారో చూడండి. అలాంటి త్యాగంలేకుండా నాది, నాకు, అనే బంధము నుండి ఎలా విడుదల పొందగలం.

విద్యానగర్ లో మాస్టారు తాటాకు చాకలికి ఇవ్వడం - విద్యానగర్ లో మాస్టారి ఇంటి వెనుక అంతా Open ప్లేసే. దడికడితే కాస్త మరుగుగా ఉంటుందని ఎంతో శ్రమతోటి నాలుగు మోపులు తాటాకు తెప్పించారు మాస్టారు. తెల్లవారే ఒకచాకలి ఆ తాటాకు ఇస్తే రెండురోజుల తర్వాత తెచ్చి

ఇస్తానని వచ్చాడు, నా దగ్గరకొస్తే కాదంటేకాదని పంపేశాను. నేను లేనప్పుడు మాష్టారిని అడిగాడు. తీసుకుపొమ్మన్నారు. ఇక మరలా అతడు తెచ్చి ఇవ్వలేదు. వీరు అడగబంపలేదు. తనకవసరమైన వస్తువునుకూడా మాష్టారు ఎలా దానంచేస్తున్నారో చూడండి. రామదాసి తనకు పనికిరాని పుస్తకం ఇచ్చేందుకే తల పగులకొట్టుకొని చస్తానన్నాడు. ఇతనికి త్యాగం అంటే ఏమిటో ఎలా బోధపడుతుంది ? ఎన్ని రోజులు విష్ణు సహస్రనామం చదివినా ఏమౌతుంది? నైతిక విలువలు విస్తరవంటివట. ఆధ్యాత్మికత అనేది బోజనమన్నమాట. అసలు విస్తరేలేకుండా అన్నం తినడం అసంభమంటారు శ్రీ మాష్టారు. ముందు నైతిక విలువలు పెంచుకుంటే అవే ఆధ్యాత్మికతకు మనలను దగ్గరచేస్తాయంటారు.

సర్వ అనర్థాలకు మూలం కోపం, కోపం ఎందుకొస్తుంది? కావాలి అనే కోరికవలన. కావాలి అనే కోరికను త్యాగంచేయకుండా విష్ణుసహస్రనామం చదువుతుంటే ఏమౌతుంది. ఈనాడు మన పారాయణలు కూడా ఈ రామదాసి పారాయణలాగానే ఉన్నాయి. పారాయణల వలన ప్రయోజనంలేదా ? అని మీరడగవచ్చు లేకేమి ? మనం చేరవలసిన గమ్యంవైపు నడవకుండా వెనుకకు నడుస్తున్నాము. గమ్యంచేరే కాలము ఎక్కువ తీసుకుంటుంది.

ఎప్పుడైనా ఎవరికైనా కోరిక వదలందే జన్మచక్రంలోనుండి విముక్తిలేదు. అతడు రామదాసుగదా ? మరి దాసునకు కోపం తగదుగదా ? బాబా చెప్పినట్లు పుస్తకం కావాలంటే డబ్బుపారేస్తే వస్తుంది. మనిషి అలా వస్తాడా? అందరిలో బాబాను చూచేదిపోయి అందరిపైన ద్వేషభావం పెంచుకుంటుంటే ఇక సాధనేముంది. అవతలివాడు మనమీద ద్వేషభావం పెంచుకొని దూరమైతే మనమేమీ చేయలేము. మనభావం సరిగా ఉంటే చాలు.

(3) నీ ఆలోచనలన్నీ నీ అహంకారమే :- ఇది చెప్పరానంత గొప్పమాట. ఇది మనసుయెక్క స్వభావానికి సంబందించినది. మనలోని అహం ఎంత పలుచబడితే మన ఆలోచన అంత తగ్గుతుంది. మనం వద్దన్న విషయాలమీదకే ఈ పాడుమనసు పోతుంది. కూరగాయలు తరిగినంత సేపు కుదురుగా గురువుగారి రూపం ధారణ చేస్తూ నామం చెప్పవచ్చుగదా? నిరంతరం నన్ను ఏమారుస్తూనేఉంది నా మనసు. కేవలం అహంకారమనే అడ్డుగోడే అందుకు కారణం. బహిరంతరములయందు వ్యాపించియున్న సాయిని వదలి లౌకిక విషయాలవెంబడి మనసు పరుగు తీయడమంటే అహంకారముకాక ఏముంది. తైలధారవలె మనస్సును సద్గురు మననంలో ఉంచవలసినదిపోయి చెత్త ఆలోచనలు రావడం ఎంత దుర్మార్గమో గదా!

పట్టువీడక యుద్ధం సాగిస్తే సాయి ఏనాటికైనా తప్పక సహాయపడకపోడనే నమ్మకమే నన్ను ఆ బాటవెంట నడుపుతుంది. ఈ లెటర్లద్వారా సత్సంగం చేసినా మంచిదేనని శ్రీ మాష్టారు ఇలా చేయిస్తున్నారండీ. నమస్కారములతో

**పె.సు.**

## మహాత్ముల వాక్యాలు

**సమ్మేళనములు ఎందుకు ?**

**సాయి మాష్టర్ భోధామృతం నుండి :**

**పదిమంది లోకిరాకుంటే**

పది మందిలోకి రాకుంటే నీలోని దోషాలు బయటపడవు. బయట పడకుంటే ఆదోషాలు నీలోనున్నట్లు గుర్తించలేవు. గుర్తించకుంటే వాటిని నిర్మూలించుకునే కృషిచేయలేవు అన్నారు. పదిమందిలో కంటే టీ కొట్ల దగ్గర, సినిమాహాళ్ళ దగ్గర బాతాఖానీ అనికాదు. సత్సంగాలు, మిత్రులతో కలసి జీవించడం.

ఉదా :- శ్రీ స్వామి వారిని సేవిస్తున్నానని నాకు తెలియకుండానే నాలో గర్వముంది. నేను మంచిదనుకొని మందిరంలో జరుపాలనుకొన్న ఒక

కార్యక్రమం ఒకవ్యక్తి నిరాకరించాడు. అక్కడ నుండి వస్తూ నాతోగూడ వస్తున్న వ్యక్తితో ఆ నిరాకరించిన వ్యక్తిని గూర్చి చాలా తక్కువ చేసి మాట్లాడుతూ నిందారోపణ చేగు ఉద్చాను. ఆ తర్వాత కొంతసేపటికి శ్రీ స్వామి వారే నాకు నాబలహీనతను గూర్చి తెలియచెప్పారు. నాభినందతి నద్వేష్ఠి అనేది నేనాచరిస్తున్నానా. ఇష్టం అయిష్టం లేకుండా జీవించగలుగుతున్నానా. అల్లామాలిక్ అంతా శ్రీ స్వామి వారేచేస్తున్నారనే భావం నాలో లేదు కదా! ప్రతిచిన్న విషయానికీ గురువు మీద ఆధారపడడమే నిజమైన సాధన గదా? దాన్ని నేనాచరిస్తున్నానా. పై విషయాలన్నీ నా ఆచరణలో ఉంటే ఆ వ్యక్తిని నిందించడం ఎందుకు? నన్నునేనే పాదరక్షతో కొట్టుకున్నంత పనైంది.

ఇంత జరిగినా మరొక రోజు మరొక పొరపాటు చేయనే చేశాను. ఒక స్వామి సేవకునకు షుగర్ వల్ల కాలు తీసేశారు అని ఒకతను చెప్పగానే అతనితో కరచాలనం (షేక్ హాండ్) ఇచ్చాను. అతనికి కాలుతీసేస్తే నాకు సంతోషమైందని అర్ధంగదా, నిజానికి గతంలో అతడు నాకెన్నో ఇబ్బందులు కలిగించి యుండవచ్చు. కానీ అతని ప్రవర్తనంతా గతజన్మ ఋణాను బంధాన్ని అనుసరించి జరిగిందే కానీ అతని మీద మనకెలాంటి భావమూ

ఉండకూడదు. ఇది సాధకుని లక్షణము. అతని మీద ద్వేషభావ ముంటే ఆ భావమే మరుజన్మకు విత్తనమై నిలుస్తుంది. కాలు తీసేశారు అనగానే సంతోషమై కరచాలనం చేశాను. అతని ఎడల మనకు గల భావం కార్యరూపం ధరించింది. నాలో ఇలాంటి లోపముంది అనే విషయం నేను మనిషి మొగమే చూడకుండా ఉంటే తెలియదుగదా! అందుకే శ్రీ మాష్టారు పదిమందిలోకి రాకుంటే నీలోని లోపాలు బయటికి రావు అన్నారు.

మనలో కరుడు గట్టిన భావాలు ఎన్ని ఉన్నాయో అవన్నీ బయటికి రావాలి. ఆ భావాలను మన వివేక విచారాలు అనే వరుపురాళ్ళకు గురిచేసి నిర్మూలించుకోవాలి. సంపూర్ణ శరణాగతి అంటే ఏమిటో నోటి మాటలతోకాక మానసిక భావాల రూపంలో మనకు మనమే సరిచూచుకోవాలి. మన భావాలను మనమే సరిచూచుకునే శక్తి సద్గురు కృపవల్లనే కలుగుతుంది. మనకు సాధనపై ఉండే ప్రీతి, ఆర్తి, వల్ల మాత్రమే సద్గురు కృప అనుభవమౌతుంది.

**సమ్మేళనం లో అందరము కలసినప్పుడు కార్య నిర్వహణలో ఉండవలసిన సహృదయత తెలిపే సన్నివేశము :**

**పరేంగి తావగాహి**

దశరధ పుత్రుడు శ్రీరామ చంద్రుల వారికి పరేంగి తావగాహి అనే టైటిల్ ఉంది. తరుల మనసులోని భావము వారు చెప్పుకోకముందే గ్రహించువాడని అర్ధము. ఒంగోలు సాయి మందిర శంకుస్థాపనప్పుడు నేను, జయ రామయ్యగారు వంటల ఇన్చార్జి. వంటచేసే చోటనే వంటవాళ్ళు పడుకోవాలి. వేకువ జామున 3 గంటలకు పొయ్యిలు వెలిగించాలని మేము చెబితే మందిర కమిటీవాళ్ళు వంటవాళ్ళు వాళ్ళ ఇళ్ళలో పడుకునేందుకు అనుమతి ఇచ్చారు. వేకువజామున వాళ్ళు లేవనందున, జయరామయ్యగారే స్నానంచేసి పొయ్యిలు వెలిగించి పొంగళి, ఉప్మా తయారు చేశారు. వంటవాళ్ళు 6 గంటలకు వచ్చారు. అలాంటి మహానుభావులు వారు.

వాళ్ళు తెచ్చిన కట్టెలు చాలకుంటే మరి రెండుసార్లు మేమే కొని తెచ్చాము. మాచేతిలో మాష్టారు డబ్బు పెట్టారు. సాయంకాలమునకు మేమిద్దరం రైలుకు బొగ్గువేసే వాళ్ళలాగ ఉన్నాము. మధ్యాహ్నం అన్నం లేదు, స్నానం లేదు. డబ్బు లెక్కచెప్పటానికి స్తోతే ఎంతసేపటికీ మమ్ములను లెక్క పెట్టలేదు. ఎందుకంటే మా డ గెటప్ అలా ఉంది. ఇవతలకు వచ్చేయబోతుంటే ఎవరో పిలిచి చిటీలు తీసుకున్నారు. ఒక మేధావి ఆచీటీలలో మేము కొన్న వస్తువులన్నీ చూచి కట్టెలు మేము తెచ్చి

వేశాముకదా అన్నాడు. కట్టెలు కొన్న అతని అడ్రసు ఇస్తా కనుక్కోండి అన్నాము. అంటే కట్టెలు కొనకుండానే డబ్బు స్వాహా చేసామని ఆమేధావి ఉద్ధేశ్యము. చీటీ క్రిందకూ పైకీ చూస్తాడు |0 ని.. లైనా ఏదో ఒకటి తేల్చడు. జయరామయ్యగారు బయటకు రాబోతుంటే కష్టంగా మిగిలిన డబ్బు తీసుకున్నారు. జయరామయ్య గారు వెయ్యి మంది పిల్లలు గల కాన్వెంటుకు కరస్పాడెంట్. ఆయన చాలా బాధపడి నన్ను మాష్టరుగారి దగ్గర ఏమీ మాట్లాడవద్దు అన్నారు. మేము అదే డ్రస్లో మాష్టరుగారింటికి వెళ్ళాము.

జయరామయ్యగారి మొహం చూస్తూనే మాష్టారు, ఏంటి అలా ఉన్నారు. భోజనం చేశారా" అన్నారు. సార్ మీసొంత పనుంటే పిలవండి. మందిర పనికి ఇక పిలవద్దు అన్నారు. జయరామయ్యగారికి మాష్టరు ఇక ఏమి మాట్లాడకుండా ''ముందు మీరు స్నానం చేసి భోంచేస్తేనే పోనిస్తాను" అన్నారు. తప్పలేదు. జయరామయ్య గారు రిక్షా ఎక్కాక, నన్నడిగి అంతా తెలుసుకున్నారు. "ఓరి మీదుంప తెగ అలా చేశారా అని ఒక్కమాట అన్నారు. అంతే జయరామయ్యగారి మనస్సులో బాధ ఎప్పుడో అర్ధం చేసుకునే, స్నానం చేయించి అన్నంపెట్టి చల్లబరచి పంపారు. ఆవ్యక్తి స్థాయి

ఏంటి, వారు మాట్లాడిన తీరేమిటి. ఇలాంటి వ్యక్తులతో మాష్టారు కాబట్టి ప్రశాంతంగా నెట్టుకొచ్చారు.

**సమ్మేళనముల ధ్యేయం ఏమిటి ? సద్గురువు మనలో ఆశించే మార్పు ఏమిటి ?**

**శ్రీ సాయి లీలామృతం నుండి :**

సామాన్య బోధకునిలాగా సాయిబాబా 'మాయ', 'బ్రహ్మము' మొ॥న పెద్ద పెద్ద మాటలు వల్లించలేదు. సామాన్యులకవి నిరుపయోగమేగాక, అహాన్ని పెంచుతాయిగూడ. సామాన్యంగా ఎంతో చిన్నవనిపించే విషయాలే చాలా పెద్దవి. వాటిని చక్కదిద్దుకొని, నిజమైన మానవత్వాన్ని అలవరచుకొనడమే ధర్మమని, దాన్ని సాధించకనే సాధన ప్రారంభిస్తే ఇహపరాలు రెండూ చెడతాయనీ ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. వెనుక సాయిచెప్పిన మామిడిపూతవలె మనం సద్గురుభక్తి నుండి మధ్యలో రాలిపోకుండాను, మరుజన్మలో దుఃఖం కలుగకుండానూ వారి ఉపదేశాలు ఉపకరిస్తాయి. సాయి భక్తులనెలా హెచ్చరించేవారో చూద్దాము: ఒకసారి అంజన్వేల్ నుండి మధురదాస్ అనే భక్తుడువచ్చి, సగుణమేరునాయక్ ఇంట్లో దిగాడు. ఒకరోజు వాళ్ళిద్దరూ సాటివారి దోషాల గురించే మాట్లాడుకున్నారు. తర్వాత మధురదాసు మశీదుకు వెళ్ళగానే బాబా చికాకుగా. "ఏమిటి సగుణ్

అంటున్నాడు?" అన్నారు. తమ సంభాషణ బాబాకెంతో బాధ కలిగించిందని అతడు గ్రహించాడు. దుష్ప్రచారము, దానిని ఆసక్తితో వినడమేగదా దుస్సాంగత్యమంటే? అది నిజమైనా, అబద్ధమైనా సర్వమూ సాయిరూపమన్న వివేకాన్ని పాడుచేసి, పుణ్యమపహరించి, హృదయాన్ని కలుషితం చేస్తుంది. అలాగే ఒకరోజు వసతిగృహంలో ఒకడు వేరొకరి గురించి అపవాదులు కల్పించి, వారి మనస్సులు విరిచేయాలని తలచాడు. తర్వాత అతడు బాబా లెండీకి వెళ్తుంటే ఎదురయ్యాడు. అపుడాయన, మలం తింటున్న ఒక పందిని అతనికి చూపి, "అది మలమెంత ప్రీతిగా తింటోందో చూచావా? సాటివారి గురించి అపవాదులు కల్పించడమలాంటిదే! క్రమంగా మనలను సాటివారు ఏవగించుకుంటారు. అంతేకాదు, అలాచేస్తే మనం కష్టపడి సంపాదించుకున్న పుణ్యమంతా వారికి, వారి పాపం మనకూ వస్తాయి. ఇక శిరిడీ యాత్రవలనగూడ మనకేమి ప్రయోజనం?" అన్నారు. అందుకే క్రీస్తు, “ఇతరుల దోషాలెంచకు; ఎంచితే భగవంతుడు నీ లోపాలెంచుతాడు. (క్షమించడు)" అని, సాటివారినెంత కొద్దిగా నిందించినా నరకంలో శిక్ష తప్పదనీ చెప్పాడు. "ప్రక్కవాడి కంట్లో నలుసు తీసేముందు, నీ కంటిలోని (తప్పులెంచే లక్షణమనే) దులాన్ని తొలగించుకో అన్నారు.

ఇతరులను మనస్సులో గూడ ద్వేషించకూడదు. హత్య, శతృత్వము, ఋణము- వీటి ఫలితమనుభవించక తప్పదన్నారు సాయి. ఒకరోజొక భక్తుడు రవ్వకేసరి ప్రసాదంగా పంచుతున్నాడు. వేరొక భక్తునితో, "ప్రసాదం తీసు కున్నావా?" అన్నారు బాబా. అతడికి, తనకూ భేదాభిప్రాయాలుండటం వల్ల ప్రసాదం తీసుకోలేదన్నాడతడు. అపుడు సాయి, 'ఇచ్చేది, యివ్వబడేది. పుచ్చుకొనేది యెవరు? అంతా ఒక్కటే. ఎవరినీ శతృవులుగా తలచవద్దు' అన్నారు. ద్వేషమెంత ప్రమాదకరమో! చెన్నబసప్ప వీరభద్రప్ప అనే పాము కప్పలకు పూర్వజన్మలో సాయిసన్నిధి లభించినా, పరస్పర ద్వేషంవలన హీనజన్మలు లభించాయి.

**- శ్రీ సాయి లీలామృతం**

**సమ్మేళనములు నివహిమ్చుకొనే పద్ధతి మాష్టారి మాటల్లో :**
**శ్రీసాయినాథ ప్రబోధామృతము నుండి**

మనం ఒకరినుండి ఒకరు వేరు అన్న భావం బలపడడానికి ఆధునిక జీవితంలో ఒక కుటుంబంతో ఒక కుటుంబానికి ఎట్టి సంబంధాలూ లేకుండా బ్రతకడం ఒక పెద్ద కారణం. అలాకాక భక్తుల కుటుంబాలన్నీ వారానికో, పక్షానికో ఒకచోట సమావేశం కావడం. కలసి వేడుకలు పూజాదికాలు చేసుకోవడం దీనికెంతో ఉపకరిస్తుంది. సహజమానవ

ప్రవృత్తిననుసరించి కీచులాటలు, పోటీలు భేదాలు వస్తే రావచ్చు. అందుకు కారణం అంతస్తులు, కులమత భేదాలు, ఆడంబరాలు అనే దౌర్భాగ్యపు అడ్డుగోడలు హృదయాలను సంకుచితం చేయడమే. కలవారినే 'గౌరవించడం, లేనివారిని చిన్న చూపు చూడడంవంటి హీన వికార చేష్టలను నేటి సమాజం నూరిపోస్తుంది. వాటిలో చిక్కిన హృదయాలకు పూజలు, జపాలు, ఏవి ఉపకరించవు. కారణం వాటి ప్రయోజనం హృదయాలను అట్టి భ్రాంతులనుండి క్షాళన చేయడమే అట్టి భేదాన్ని చూపే చోట్లను వారెంత భక్తులలాగా నటించినా- భక్తులు బహిష్కరించాలి అట్టివారు తమకు తెలియకనే తమ మానవత్వం కంటే, ఆత్మకంటే, నశ్వరము, స్వార్ధానికి ప్రతీకలు, మృతములు అయిన డబ్బు, అంతస్థు మొదలైన వాటికి ఎక్కువ విలువనిచ్చి తమను తామే కించపరచుకున్నట్లే. ఇటువంటి హీనభావాలకు నిలయాలు గనుకనే సాధువులు, తపస్వులు రాజభవనాలను, మహానగరాలనూ సందర్శించరాదని ఆధ్యాత్మిక గ్రంధాలు నిరసించాయి. అట్టి వాటిని సందర్శించినవారి తపస్సు క్షీణిస్తుందని శాస్త్రం, అలాగాక తమ కలిమి భగవత్ప్రసాదమనీ, ఆగంతకుల, అతిధుల రూపంలో దైవమే వస్తాడని తలచి పేదలను సహితము ఆదరంతోనూ గౌరవంతోనూ చూచే భక్తులతో కూడి భక్తిపరమయిన వేడుకలు చేసుకోవచ్చు. వారికట్టి


భావమున్నదో లేదో తెలియాలంటే, ధర్మకార్యాలకు అహంకారంతో, కీర్తి కాంక్షలతో గాక భక్తిభావంతో యధాశక్తి సహకరిస్తారో లేదో చూడవచ్చు. అలాకాక ఆడంబరాల కోసం విలాసాలకోసం ఎక్కువ వ్యయం చేసేవారి సంసర్గం వలన తపశ్శక్తి క్షీణిస్తుంది. అలా పైన చెప్పినట్లు వేడుకలు చేసుకుంటూ ఒకరిలో ఒకరు సాయిని చూచుకుంటూ, అట్టి వివేకంతో, సహనంతో ప్రేమతో వుండడం వలన ఒకరినుండి ఒకరు వేరన్న భావం పలచబడు తుంది. అందరొక కుటుంబముగా రూపొంది తమవారిగా తలచి ఒకరి కష్టసుఖాలు వొకరు పంచుకొనే ఆత్మీయత రావాలి. ఇలా ఒక పరిమితిదాటి కుటుంబప్రేమ ఏర్పడ్డప్పుడు అలానే ఎవరినయినా ప్రేమించగల సామర్థ్యము, తమ బంధువులపట్ల ప్రత్యేక మమకారము తగ్గుతాయి. అందరిపట్ల సమభావం రావాలి. కారణం అందరిలో సాయి సమానంగా వున్నారు. సాయిపైగల ప్రేమ కారణంగా వారందరిపైనా ప్రేమ ఏర్పడుతుంది. అవసరాలవలన, మమకార బాంధవ్యాలవలనగాక! అప్పుడు అందరిలోని 'నేను' అన్న ప్రజ్ఞమీద మన దృష్టి ఎక్కువ కేంద్రీకృతమై భేద దృష్టి వలచబడినదని గుర్తు. అలాటి భక్త కుటుంబాలలో ఎవరైనా మనపట్ల భేదభావంతో ప్రవర్తించినా మనం మాత్రం వారు మనము వేరన్న గత అజ్ఞాన సంస్కారబలంచేత, దానివలన ఏర్పడిన ఋణానుబంధం వలన యిప్పుడిలా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ప్రవర్తిస్తున్నారనీ, కాని వారి రూపంలో గూడ ఆ ఒక్క ఆత్మతత్త్వమే ఉన్నదనీ గుర్తించాలి. ఈ సందర్భంలో సాయి అసూయను జయించడం గురించి, ఎవరైనా మనపై కోపించినా మనమెలా మసలుకోవాలో చెప్పిన సూక్తులను పఠించి అలా చేసినవారిని స్మరించి, వారి రూపంలో మనసార సాయి తత్త్వాన్ని భావించి, మనస్సులోకి వైరభావాన్ని రానివ్వకుండా చూచుకోవాలి. ప్రకృతి సహజంగా వెనుకటి అలవాటువలన ఎప్పుడైనా మనమూ ఆవేశపడి ప్రతిక్రియ చేయడం సంభవిస్తే దానిని గురించి సాయి ప్రార్ధనానంతరం, చరిత్ర పారాయణానంతరం ఆ సంఘటన గురించి పునరాలోచన, ఆత్మవిమర్శ చేసుకోవాలి. మన శ్రేయస్సుకు మనమే ఎలా విఘాతం కలిగించుకొన్నామో గుర్తించాలి. వీలయితే అవతలివారితో పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేసుకొని మనపొరపాటును మన్నించమని చెప్పాలి. లేక తొలగియుండాలిగాని మనస్సులోని భేదాన్ని మాత్రం నిలువనివ్వకూడదు. “ఎవరినీ నీ శత్రువులుగా తలచకు" అన్న సాయి వాక్యాన్ని పాటించ యత్నించాలి. ఇలా కులమతభేదాలు పాటించవద్దని చెబుతే కొందరు సాంప్రదాయకులకు విడ్డూరంగా తోచవచ్చు. కాని సాయియందు గురుభావం నిజంగా వుంటే అట్టి భేదం తగదు. వారి బోధయందు విశ్వాసం లేకుండా ఆయనపై విశ్వాసముంచడమెలా సాధ్యం?

ఇలా సాటివారితో మమకారాన్ని గాక ప్రేమ భావాన్ని పెంచుకోవాలి. అంటే అందరిని సాయి రూపంగా అంటే మనలోని 'నేను' అన్న ప్రజ్ఞ రూపాలుగా చూడడం అభ్యసించాలి. ఇట్టి పరిణతి అవసరం గనుకనే మన పూర్వీకులు, సర్వమతాలు కూడా ఏదో ఒక రూపంలో నాలుగాశ్రమాలనూ కొద్దో గొప్పో ఆదేశిస్తూనే వచ్చాయి. బ్రహ్మచర్యంలో గురుశుశ్రూష, సంధ్యావందనం ద్వారా ఇట్టి విజ్ఞానాన్నార్జించి గృహస్థంలో తన అవసరాలను చూచుకొనే ఏకాంత జీవితంలోంచి భార్య, బిడ్డలు, తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు యిలా యింకా యింకా విశాలంగా అట్టి ప్రేమను అనుష్టించడం నేర్చుకోవాలి. అట్టి నియమంగలది గనుకనే దానిని గృహస్థ ఆశ్రమం అన్నారు. అలా విస్తరించే ప్రేమ, మమకార పరిధు, నిదా దాటి సర్వవ్యాప్తమ వడం సన్యాసాశ్రమ లక్షణం. నామరూపాలద్వారా సర్వగతమైన పరమాత్మ తత్వాన్ని దర్శించి సేవించడం గృహస్థాశ్రమ ప్రయోజనం. అందుకే సర్వధర్మ కార్యాలు, ఆశ్రమ మందిర నిర్మాణ, నిర్వహణాదికర్మలు, అధ్యయన, అధ్యాపనాదులు, శిష్యశిక్షణ మొదలైనవన్నీ గృహస్థుడికి చెప్పబడిన విధులు మాత్రమే.

ఇలా సాటివారితో మమత నతిక్రమించిన ప్రేమ తత్వాన్నలవరచుకోవడంలో సమిష్టి ప్రార్ధన, ధ్యానము ఎంతో ఉపకరిస్తాయి. ఒకే నిర్ణీతమైన


సమయంలో అందరు భక్తులూ ఒకే విధమైన ప్రార్థన, ధ్యానము చేయడము, అవకాశమున్నంతవరకూ ఆ సమయంలో భక్తులందరూ చేరి అట్టి సాధనలను కొనసాగించడం ఎంతో ఉపకరిస్తుంది. ఇట్టి సమావేశ స్థలాలే దేవాలయాలు. పండుగలు, వివాహాలు, భజన, సద్గ్రంధ ప్రవచనము, పూజ, ధ్యానము అందరూ కలసి చేసుకొనే పాఠశాలవంటిది దేవాలయం. ధర్మ ప్రవచన విద్యాలయాలు దేవాలయాలు. ఈనాడు విస్తారంగా వృద్ధి చెందిన పట్టణాలలో అందరూ ఆలయాలలో సమావేశం అవడం తరచుగా సాధ్యపడదుగనుక ఒక భక్తుని యింట్లో ఆ ప్రాంతంలోని వారందరూ చేరి సామూహికంగా ప్రార్థనాదికాలు చేసుకోడం సాధనకెంతో దోహదం చేస్తుంది. ఒక వంక సర్వులలోనూ ఆత్మనే చూచేందుకు అది ఉపకరిస్తుంది. మరొకవంక ఆ ప్రదేశంలో దైవశక్తి జాగృతమై సాధనను పటిష్టం చేయడానికి ఉపకరిస్తుంది. అలానే భక్తులందరూ కలసి సేవా కార్యక్రమాలు చేయడం కూడా ఎంతో దోహదం చేస్తుంది. ఇందుకే శ్రీసాయి భక్తులను హారతులు చేయనిచ్చారు. శ్రీరామనవమి, ఉరుసు, గురుపూర్ణిమవంటి పండుగలు జరుపుకునేలాగ భక్తులను ప్రోత్సహించారు. తాము కూడా శిరిడీ చేరిన మొదట్లో తాకియాకు రాత్రిళ్ళు వెళ్ళి అక్కడ సాధువులతో కలసి కీర్తన చేసేవారు. చావడి ఉత్సవము వంటివి భక్తులను చేయనిచ్చారు. ఇలా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

తన ప్రాంతము, పట్టణములోని భక్తులతోనేగాక యితర ప్రాంతాల వారితో గూడ హృదయ సమైక్యత నందగలందులకే తీర్థక్షేత్రాలను దర్శిస్తూండడమవసరం. అట్టి యత్నానికి అచ్చట మహనీయులు చిరకాలం చేసిన తపశ్శక్తి దోహదం చేస్తుంది. అందుకే దానవమికి వెడతానన్న భక్తునికి సజ్జనగడ్కి వెళ్ళమని ప్రోత్సహించారు సాయి.

మనం తెలుసుకోడానికీ, హృదయగతం చేసుకోడానికీ అట్టి ధర్మాన్ని తెలిపే గ్రంధాలను చదువుకోవాలి మరలా, మరలా, అంతేగాక మనం తెలుసుకున్న దానిని సాటివారికి ఎవరికి చెప్పదగిన రీతిన వారికి-చెప్పాలి. అలా చెప్పడంలో మన అవగాహన కూడా మరింత నిశితమవుతుంది. ఈ రెండూచేయని సోమరి ధర్మానికి చేటుకల్గించే వారిలో ప్రధముడు. వాడు తినేది గీత చెప్పినట్లు పాపమే. సాటి పాపులంతా వాడివలన ఏర్పడినవారే. ఇట్టి యత్నానికి స్థూలంగా ఒక పథకాన్ని సూచిస్తాను. అదే సత్సంగం. అందులో పైనిచ్చిన ధర్మ వివరణలను సమిష్టిగా అధ్యయనంచేసి చర్చించుకొని పదిమందికి చెప్పగల సామర్థ్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పొందడం అందరి కర్తవ్యం. దేశంలో పలుతావుల అట్టివారేర్పడితే అనతికాలంలో దేశము, మానవజాతి యావత్తు రామరాజ్యమవడంలో సందేహంలేదు. అయితే కొందరికిట్టి కార్యక్రమంలో పాల్గొనడానికి

బిడియము, సిగ్గూ పడతారు. అదెంత అసహజమో వారికి తెలియదు. వాక్కు మానవునికి ప్రకృతిచ్చిన సామర్థ్యం. దానిద్వారా హృదయాలమధ్య కవాటాలు తెరుచుకొంటాయి. మనిషికందుకే కబుర్లు చెప్పుకోవడం సహజంగా సంతోషకరం. అలాకాని వారిలో అసహజమైన బలహీనత తావుచేసుకొన్నదన్నమాట. ముందు పుటలలో తెలిపిన కృత్రిమమైన బిగింపు మనస్సులో స్థిరపడిందన్నమాట. దానిని విడవకుండా వారేమీ సాధించలేరు. ఇదంతా చదివి భీతిచెందిన కొందరు "ఎందరో మహనీయులు- శ్రీరామకృష్ణ పరమహంస, రమణ మహర్షి వంటివారు యివేవీ చేయకుండానే ఆత్మ సాక్షాత్కారం పొందారు గదా!" అంటారు. మరలా "పోనీ మీరు అలాగే చేయండి చూద్దాం!!" అంటే "మనం వారంతటివాళ్ళముగాలేదు గదా!" అంటారు. వారంతటివారు యిలా చేస్తే అయ్యారు.


**- సాయి ప్రభోదామృతం**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి



సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు